# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 153 | హైదరాబాద్ | శుక్రవారం 05-12-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ: కేంద్రం

## నేటి భారతం

- ఎన్నికల సంఘం అనేది ఎంతో పరిష్టంగా ఉండాలి.. నీతిగా, నిజాయితీగా, నిర్భయంగా పనిచేయగలిగి ఉండాలి..
- అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.. ఓటేసిన ప్రజలకు సరైన న్యాయం జరుగుతుంది..
- కానీ ప్రస్తుతం విశిష్టమైన ఎన్నికలసంఘం కూడా.. అధికార పార్టీలకు అమ్ముడుపోతోంది..
- శేషన్ లాంటి డేరింగ్, డేషింగ్ అధికారులు.. భూతద్దం పెట్టి వెదికినా కనిపించడం లేదు..
- కేవలం డబ్బు మాత్రమే ఎన్నికల సంఘాన్ని శాసిస్తోంది..
- దీంతో ఓట్లేసే ప్రజలు కూడా తప్పదారి పడుతున్నారు..
- డబ్బులు, బీరు బాటిళ్లకు, బిర్యానీ పొట్లాలకు..
- అత్యంత దారుణంగా అమ్ముడుపోతున్నారు..
- అవినీతి నాయకులకు పట్టం కడుతున్నారు..
- తాము ఎన్నికల్లో ఖర్చుపెట్టినదానికి,
- వంద రేట్లు అవినీతి మార్గాల్లో ప్రజల నుంచే కొల్లగొడుతున్నారు..
- పరిస్థితులు ఎప్పుడు మారతాయి అని భరతమాత
- కన్నీళ్లతో ఎదురుచూస్తోంది..

– వి.జీ
పరిశోధనాత్మక పాత్రికేయులు..

## ఏడాది తిరిగేలోపు

# విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభం

11లో



- ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి
- కేంద్రం, విపక్షాలను కలుపుకుని ముందుకు సాగుతామని వెల్లడి



11లో

## శ్రీవారి భక్తులకు అలర్ట్..

వైకుంఠ ద్వార దర్శనాలపై టీటీడీ కీలక ప్రకటన

## ఆ ఒప్పందాలన్నీ 45 రోజుల్లో

# కార్యరూపం దాల్చాలి



11లో

### సీఎం చంద్రబాబు ఆదేశం

- రాష్ట్రానికి రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- రాష్ట్రంలో 56,278 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వల్లే ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్న చంద్రబాబు

## ప్రపంచాన్ని వణికిస్తున్న మలేరియా..

### 2024లో 6.10 లక్షల మంది మృతి




11లో

- 2024లో ప్రపంచవ్యాప్తంగా 28.2 కోట్ల మలేరియా కేసులు
- మలేరియా కారణంగా 6.10 లక్షల మంది మృతి.. వీరిలో అత్యధికులు చిన్నారులే
- మందులకు లొంగని మలేరియా.. పెరుగుతున్న డ్రగ్ రెసిస్టెన్స్ పెనుసవాల్

## ఛత్తీస్‌గఢ్‌లో

# భారీ ఎన్‌కౌంటర్..

### 18 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం

- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు

11లో



## పంచాయితీ ఎన్నికల్లో

# గంపగుత్త బేరాలు..!

తెలంగాణ రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రకరకాల విన్యాసాలు చోటుచేసుకుంటున్నాయి.. అభ్యర్థులు తమ మేధస్సును వుపయోగించి మరీ ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడిపోయారు.. కొందరు డబ్బు ఆశ చూపిస్తున్నారు.. కొందరు కాంట్రాక్టులంటూ, మరికొందరు మందు అంటూ ఇంకా ఏవేవో చెబుతూ తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.. కానీ కొందరు మేధావులు మాత్రం గంపగుత్త బేరాలు పెడుతున్నారు.. కులం, పరిచయం, స్నేహం అనే పదాలను అల్లుకుని ఒక గుంపును కొనేస్తున్నారు.. దీన్నీ గంపగుత్త బేరాలు అంటారు.. ఇక కొంతమంది రకరకాల ఆశలు చూపి, తాయిలాలు అందిస్తూ తమ గెలుపును ఏకగ్రీవం చేసుకుంటున్నారు.. మరికొందరు తమ పంచాయతీని దత్తతు తీసుకుంటున్నారు.. ఇలా రక రకాలుగా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.. అయితే రాజకీయ విశ్లేషకులు ఇలాంటి పరిణామాలు తలనొప్పులు తీసుకుని వస్తాయని హెచ్చరిస్తున్నారు.. చూద్దాం మరి ఎవరెవరు విజయం అందుకుంటారో..?




12లో

## ఈ మున్సిపాలిటీలను స్పెషల్ జోన్ గా మార్చాలని డిమాండ్




మీర్ పేట్, డిసెంబర్ 04 (భారత శక్తి): మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేసే ప్రక్రియపై స్థానిక నాయకుల అభ్యర్ధన మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్నన్ తో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు కోరారు.

* బడంగ్పేట్ కార్పొరేషన్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేసే ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి
* ప్రజల సౌకర్యార్థం ఎల్బీనగర్ జోన్ లో తాత్కాలిక విలీన నిర్ణయం
* బడంగ్పేట్, మీర్పేట్, జల్పల్లి, తుక్కుగూడ, తుర్కయంజాల్, పెద్ద అంబర్పేట్‌లను కలిపి స్పెషల్ జోన్ గా చేయాలి. జిహెచ్ఎంసి

కమిషనర్ ఆర్వీ కర్ణన్ సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తిని సానుకూలంగా స్పందిస్తూ, "బడంగ్పేట్ కార్పొరేషన్‌ను ఎల్బీనగర్ జోన్‌లోనే విలీనం చేస్తాం" అని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగేందుకు చర్యలు చేపడతామని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటి?: మహేశ్‌కుమార్ గౌడ్






హైదరాబాద్, డిసెంబర్ 04 (భారత శక్తి ): తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. దేవుళ్ల విషయంలో సీఎం రేవంత్ చెప్పిన సామెతను రాజకీయం చేయడం తగదని చెప్పారు. ''కొణిజేటి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదు. ఈ దేశానికి వారు సంపద. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటి? భారత రాష్ట్ర సమితి కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పనిచేస్తున్నారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులోకి వస్తాయి. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుంది. అవినీతికి అలవాటు పడిన కేసీఆర్ కుటుంబానికి.. మా ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అంటూ ఆరోపణలు చేయడం అలవాటుగా మారింది'' అని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## సమ్మిట్ బందోబస్త్ పై రివ్యూ



* ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సిపి సుధీర్ బాబు

రాచకొండ, డిసెంబర్ 04 (భారత శక్తి ): రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, బందోబస్త్ మీద వివిధ విభాగాల అధికారులతో రాచకొండ సిపి సుధీర్ బాబు, అడిషనల్ డీజీ ఫైర్ విక్రమ్ సింగ్ మాన్, శశాంక్ లతో కలిసి గురువారం ఫ్యూచర్ సిటీలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలోరాచకొండ సిపి మాట్లాడుతూ,అగ్ని ప్రమాదం జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై, బందోబస్త్ ఏర్పాట్లపై గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించిన విషయాలు చర్చించి మీటింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. బందోబస్త్ విషయంలో ఏ మాత్రం పొరపాటు చేయవద్దని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ నిర్వహిస్తునందున లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, అక్టోపస్, గ్రేహౌండ్స్, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్స్ లతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సమ్మిట్ కి కావాల్సిన సదుపాయాలపై, బేరక్స్, మెస్, కిచెన్, మరుగుదొడ్లవంటి మౌలిక సదుపాయల గురించి అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ పెట్టుబడి సంస్థల ప్రతినిధులు, బహుళ సంస్థల అధినేతలు, దేశీయ సంస్థల ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలతో కలిపి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు అధికారులు వెల్లడించారు. వీఐపీ ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత ఉంటుంది. గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో అడుగడుగునా నిఘా పెట్టేందుకు సుమారు వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ సెంట్రల్ పోలీసు కంట్రోల్ రూమ్ కు అనుసంధానమై ఉంటాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నారు. రహదారుల మళ్లింపు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ నిర్వహణ వంటి వాటి కోసం ట్రాఫిక్ మార్షల్స్ నియమించుకోనున్నారు. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు జరగకుండా ఆయా మార్గాలను పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుంది. సాధారణ ప్రజలు, వాహనదారులకు రెండు రోజుల పాటు ఆయా మార్గాలలో రహదారుల మళ్లింపులు ఉంటాయని తెలిపారు.



## బాచుపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల ఘనస్వాగతం



* నేదునూర్ లో అయ్యప్ప మహాపడి పూజలో కిచ్చెన్న
* సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై స్థానిక నేతలతో కేఎల్ఆర్

మహేశ్వరం,డిసెంబర్ 04 (భారత శక్తి): కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘంగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో సమాలోచనలు చేశారు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ప్రజాభిప్రాయ సేకరణ చేసేందుకు ఊరి బాట పట్టారు కేఎల్ఆర్.ఉదయం 7 గంటలకు మీర్ఖాన్ పేట చేరుకుని స్థానిక మండల నాయకులు, గ్రామ పెద్దలు, ఇందిరమ్మ కమిటీలు, బూత్, గ్రామ కమిటీలు, మహిళలతో విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉండటంతో కోఆర్డినేటర్స్ ను నియమించారు. మహిళలను సైతం స్థానిక నాయకత్వంపై వివరాలు అడిగి లక్ష్మారెడ్డి తెలుసుకున్నారు. గ్రామస్తులంతా కలిసి కట్టుగా... పార్టీ శ్రేణులు భేషజాలకు పోకుండా కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని కిచ్చెన్న కోరారు. అనంతరం నేదునూరు ఆలయంలో జరిగిన అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవానికి హాజరయ్యారు లక్ష్మారెడ్డి. గురుస్వాములు దీవెనలు, హరిహరసుతుడి ఆశీస్సులు తీసుకున్నారు.బాచుపల్లి గ్రామస్థులంతా కలిసి కాంగ్రెస్ నాయకులకు ఘనస్వాగతం పలికారు. తిరుగులేని మేజార్టీతో హస్తం పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామని భారీ ర్యాలీ చేశారు ఆడపడుచులు, స్థానిక ప్రజలు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు, మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణానాయక్, సీనియర్ నాయకులు టీపీసీసీ జీఎస్ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలీలను మోసం చేసిన మేనేజింగ్ పార్టనర్స్

* కోట్ల రూపాయలు దండుకున్న దండుపాళ్యం దగాకోరులు
* పద్మశాలి హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ భవన నిర్మాణంలో మోసం
* కోర్టు ఆదేశాలున్నా.. ఇన్వెస్టిగేషన్ చేసి చర్యలు తీసుకోని పోలీసులు

ఉప్పల్, డిసెంబర్ 04 (భారత శక్తి): పద్మశాలి కులస్తులమనే పేరుతో వ్యాపారాలలో, భవన నిర్మాణాలలో పద్మశాలీలే భాగస్వాములుగా ఉండాలని వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారు కొంతమంది పద్మశాలి మోసగాళ్లు. ఉప్పల్ మెయిన్ రోడ్డులో పద్మశాలి హ్యాండ్లూమ్స్ టెక్స్ టైల్స్ మార్కెట్ పేరుతో 220 మడిగెల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. శ్రీ లక్ష్మి దుర్గా ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ పేరుతో అందులో 29 మంది భాగస్వాములుగా చేరి సమానమైన వాటా డబ్బులు పెట్టినారు. అందులో గడ్డం వెంకటేశం, తీరందాస్ ధనంజయ, వనం నరసింహ, గోశిక కృష్ణ, గుజ్జు సత్యం, మేనేజింగ్ పార్ట్నర్స్ గా అంతకు మునుపు మేనేజింగ్ పార్ట్నర్స్ గా ఉన్న పొట్టబత్ని యాదగిరి, దోర్నాల కొండల్ రావుల సంతకాలు ఫోర్జరీ చేసి, అక్రమంగా వారిని తొలగించి, ఐదుగురు సభ్యులు ఎటువంటి తీర్మానం లేకుండా, మేనేజింగ్ పార్టనర్స్ అయ్యి, కులం కోసం ఉచితంగా కులస్తులకు సేవ చేస్తామని చెప్పి బిల్డింగ్ నిర్మాణ పనులు చూస్తామని ఒప్పుకున్నారు. నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో వారి బుద్ధి మారి సుమారు 30 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. బిల్డర్ కి అగ్రిమెంట్ ప్రకారం చెల్లించాల్సిన 19 కోట్లకు బదులు,30 కోట్లు చెల్లించి, 5 కోట్లు నజరానా కింద లంచంగా పొందారు. ఇవన్నీ అడగకుండా ఉండేందుకు, 20 మంది మేనేజింగ్ పార్టనర్స్ ను తొలగించారు మీ సేవ పోర్టల్ నందు. ఇంకొక డూప్లికేట్ ఫర్మ్ ఇంకోక వేరే అడ్రస్ లో నిర్వహిస్తున్నారు.భూమి ధరలో కూడా 11 కోట్ల వరకు అధికంగా వసూలు చేసారు.కట్టిన మడిగెల బుకింగ్ సమయంలో వారి పేరు మీద, వారి బంధువుల పేరు మీద 10 లక్షలు, పెరిగిన ధరల కంటే తక్కువ ధరకు రాసుకున్నారు 2 కోట్ల రూపాయలు తీసుకున్నారు. జీఎస్టీ బిల్లులలో దొంగ బిల్లులు పెట్టి 2 కోట్ల రూపాయలు దోచుకున్నారు.మొదట్లో ఫ్రీగా చేస్తామని చెప్పి చేసిన పనికి జీతాలు కావాలని 1 కోటి రూపాయలు తీసుకున్నారు. బిల్డింగ్ నిర్మాణ పనులు నాణ్యతా లోపంగా నిర్మించి 10 కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారు. వారు కొనుగోలు చేసిన షాప్స్ కి జీఎస్టీ కూడా కట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ఐదుగురు కలిసి చేసిన మోసాలను సాక్ష్యాదారాలతో చూపించి నిలదీసి మేనేజింగ్ పార్ట్నర్స్ గా ఉండుటకు అర్హులు కాదని రద్దు చేస్తూ మెజార్టీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినారు. అయినా మేము మారం అంటున్న పాత మేనేజింగ్ పార్టనర్స్. ఇన్ని ఘరానా మోసాలు చేసిన వీరిపై కోర్టు నుండి అరెస్ట్ వారెంట్ తీసుకొని వచ్చి 3 నెలల క్రితమే చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా (ఎఫ్ఐఆర్ 800/2025 ) బీఎన్ఎస్ యాక్ట్ 316,318(1),324,336(1)(3),344,351(1) సెక్షన్ల ప్రకారం వీరిపై ఇన్వెస్టిగేషన్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా గౌరవ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా లెక్కచేయకుండా పోలీస్ అధికారులు మీనమేషాలు లెక్కబెడుతున్నారని భాధితులు వాపోయారు.



## రాక్ టౌన్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి..

* తెలంగాణ ఆర్ అండ్ బీ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డికి వినతిపత్రం అందజేత..
* కార్యక్రమంలో పాల్గొన్న రాక్ టౌన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు..
* స్మశాన వాటికలను వేరే చోటికి తరలించాలని విజ్ఞప్తి..
* సానుకూలంగా స్పందించిన మల్ రెడ్డి రాంరెడ్డి..


హైదరాబాద్,డిసెంబర్ 04 (భారత శక్తి): ఎల్బీనగర్, నాగోల్ డివిజన్,రాక్ టౌన్ కాలనీలో గల అనధికారిక స్మశానవాటికలను వేరే ఏరియాకు తరలించి కాలనీ వాసులకు ఉన్న ప్రధాన సమస్యను తీర్చాలని మల్ రెడ్డి రాంరెడ్డిని కోరడం జరిగింది. రాక్ టౌన్ కాలనీలో సుమారు 6000 మంది జనాభా నివసించే కాలనీ. ప్రధాన మెయిన్ రోడ్డులో ఉన్న స్మశానవాటికల వలన రాకపోకలకు చాలా ఇబ్బంది అవుతుంది. అలాగే ఈ యొక్క స్మశానవాటికలకు పక్కనే ఉన్న గవర్నమెంట్ ప్రైమరీ అండ్ హై స్కూల్ లలో సుమారు 800 మంది విద్యార్థులు ఉన్నారు. అలాగే ఒక జూనియర్ కాలేజీలో సుమారు 300 మంది విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా ప్రతి రోజు ఈ స్మశానవాటికల వలన చాలా ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి ఈయొక్క స్మశాన వాటికలను ఉపయోగిస్తున్న వారికి వీలైనంత త్వరగా వేరే ఏరియాలో సదుపాయాలు కల్పించి వీటిని వెంటనే అక్కడకు తరలించి కాలనీ వాసులకు, గవర్నమెంట్ స్కూల్, జూనియర్ కాలేజీ స్టూడెంట్స్ కు, అధ్యాపకులకు కూడా ఇబ్బంది లేకుండా చూడాలని కోరడం జరిగింది. అలాగే కాలనీలో ఉన్న వివిధ సమస్యల పరిస్కారం కోసం సహకరిస్తూ, రాక్ టౌన్ కాలనీకి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు కూడా సహకరించాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. దానికి రాంరెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండ సహకరిస్తానని చెప్పారు. అలాగే కొత్తగా ఎన్నికైన రాక్ టౌన్ కార్యవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులుమణిపాల్ రెడ్డి కాలనీ సభ్యులు సంజీవ రెడ్డి కూడా పాల్గొన్నారని రాక్ టౌన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్, డిసెంబర్ 04 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్‌లో పటేల్ సునీత రెడ్డి ఏర్పాటు చేసిన మహా పడి పూజలో మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా కర్మానఘాట్‌లో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలోనూ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి కంచర్ల శేఖర్,గౌడుగు శ్రీను, పెంబర్తి శ్రీనివాస్,శ్యాంసుందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేం: హైకోర్టు



హైదరాబాద్, డిసెంబర్ 04 (భారత శక్తి): తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

# పంచాయితీ ఎన్నికల్లో గంపగుత్త బేరాలు..!

- కళ్లుచెదిరే బహుమతులు అందిస్తున్న అభ్యర్థులు..
- ఏకగ్రీవాలు చేసేందుకు అన్ని పార్టీల కసరత్తులు..
- ప్రభావం చూపనున్న కులం, డబ్బు, మద్యం ఇతరాలు..
- దౌర్జన్యంతో, భయోత్పాదం సృష్టించడం మరొక ఫంథా..
- రాజకీయ పలుకుబడి, ఆశలు కలిగించే వాగ్ధానాలు మరో ఎత్తు..
- వ్యక్తిగత పేరు ప్రతిష్ఠలున్నవారు కొంతవరకే కనిపిస్తున్నారు..
- నీతి, నిజాయితీ అన్న పదాలు ఏనాడో నిర్వీర్యం అయిపోయాయి..
- ఒక మంచి వ్యక్తిని ఎన్నుకోవడం అనే ప్రక్రియ భ్రష్టుపట్టింది..
- వేలంపాటలో అభ్యర్థులను ఎన్నుకోవడం కూడా జరుగుతోంది..
- గ్రామాల్లో పట్టు కోల్పోతున్న నీతిమంతమైన రాజకీయాలు..
- పల్లెల అభివృద్ధి అటకెక్కింది.. దేశ అభివృద్ధి అమ్ముడుపోతోంది..
- పంచాయితీ ఎన్నికల ప్రసహనంపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న స్పెషల్ స్టోరీ..






(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, డిసెంబర్ 04 (భారత శక్తి ) :** వచ్చే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ అంతే టి.జీ.ఎస్.ఈ.సి. నిర్వహిస్తున్న 2025-26 పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, "ఏకగ్రీవాలు, ఓట్ల కొనుగోలు, ఓటర్లకు బహుమతులు, వాగ్ధానాలు.. ఇవన్నీ ఇప్పుడు పెద్ద చర్చనీయాంశ అంశాలుగా మారిపోయాయి.. క్రింది విశ్లేషణలో ప్రస్తుతం బయటకొస్తున్న రాజకీయ వ్యూహాలు, వాటి ప్రభావాలు, అలాగే ఎన్నికల సంఘం ప్రయత్నాలు, సమస్యలు ఇవన్నీ సమగ్రంగా పరిశీలిద్దాం..

**ఏకగ్రీవాల వాతావరణం :**

టి.జీ.ఎస్.ఈ.సి. ఇటీవల ఏకగ్రీవాలపై కఠిన మార్గదర్శకాలు అంటే గైడ్‌లైన్స్ జారీ చేసింది. ఏకగ్రీవంగా అంటే పోటీ లేకుండా ఒకే అభ్యర్థి ద్వారా పంచాయతీ పదవి ఖాయం చేసుకోవాలంటే, ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి చేయాలని స్పష్టం చేసింది. మోసాలు, బెదిరింపులు, ఆకర్షణలు లేకపోవడం మెయింటైన్ చేయాలని సూచించింది..

ఖచ్చితంగా నిబంధనల మేరకు ఏకగ్రీవం అయితే మాత్రమే ఫలితం ప్రకటించాలని, ఏకగ్రీవం అక్రమ మార్గంలో జరిగితే మాత్రం ఆ ఎన్నికను రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించింది.. కాగా ప్రథమ దశలోనే సుమారు 150పైగా గ్రామ పంచాయతీలు పోటీ అనేది లేకపోవడంతో ఏకగ్రీవంగా ఫలితం ప్రకటించుకోవడం జరిగింది.

అధికారులకు, అభ్యర్థులకు, ప్రజలకు ఏకగ్రీవం అనేది అంత సులభమైన మార్గం కాదని సులభ మార్గం కాదు అని టి.జీ.ఎస్.ఈ.సి. స్పష్టం చేస్తోంది. ఇది వాస్తవంగా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఒక అడుగు మాత్రమే అని భావించాలి..

**సమస్యలు :**

గతంలో, కూడా ఏకగ్రీవం చేయడం సులభం.. అనుకునే ధోరణి ఉండేది. అయితే ఇప్పుడు, "ఏకగ్రీవాల కోసం మోసాలు, బెదిరింపులు, కరెన్సీ, బహుమతుల వితరణ వంటి జోక్యాలు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి.

ప్రస్తుత పరోస్తితుల్లో ఏకగ్రీవాలు జరుగుతున్నా.. గ్రామ స్థాయిలో పరిణామాలు, స్థానిక రాజకీయ వాతావరణం, వర్గాలు, బలగాల ప్రేరణ వంటివి చాల సంక్లిష్టం. అంతేకాకుండా, ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లుగా చూపించడానికి బెక్‌డోర్ ఒప్పందాలు అంటే అక్రమ మార్గాల ద్వారా ఒప్పొందాలు జరిగే ప్రమాదాలు ఉన్నాయి. మొత్తం మీద ఏకగ్రీవాల పునరాలోచన బాగుంది. కానీ శక్తివంతంగా అమలు, స్వతంత్ర, పారదర్శక పర్యవేక్షణ లేకపోతే, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మిగిలిపోతుంది.. అంటే అంగబలం, అర్ధబలం ఉన్నవాడే ఎన్నికయ్యే ప్రమాదం ఉంటుంది..

**ఓట్ల కొనుగోలు :**

ఈ ఎన్నికల్లో ఓట్లను గంపగుత్తగా కొనడమే కాకుండా.. అబద్ధపు వాగ్ధానాలు, బహుమతులను పంచడం.. భరోసా ఇస్తామని నమ్మించడం, అమలుకు వీలుగాని హామీలు గుప్పించడం వంటివి విస్తృతంగా వినిపిస్తున్నాయి.. కనిపిస్తున్నాయి..

ఉదాహరణకు, ఒక జిల్లాలో కొంతమంది అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోవడానికి ఫ్రిజ్, గ్రైండర్లు, ఇతర హోమ్ అప్లయిన్సులు ఇవ్వడం ప్రారంభించారు. ఈ బహుమతులకు సంబంధించి, వారు ఒక్క ఓటర్‌కు సుమారు రూ. 2,000 ఖర్చు చేస్తున్నట్టు వార్తలు వచ్చాయి.

ఈ విధానాన్ని వారు "వోటుకు బదులుగా బహుమతి, ఉపకరణం గా చూపించడానికి ప్రయత్నిస్తున్నారు.. తద్వారా తమకు న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా తప్పించుకోవచ్చని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది..

బహుమతులు మాత్రమే కాకుండా అలవిగాని హామీలు కూడా గుప్పిస్తున్నారు.. కొంతమంది అభ్యర్థులు ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, జీవిత బీమా, అలాగే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిసామని వాగ్దానాలు చేస్తూ ఉంటారు. ఇవి తెలంగాణ గ్రామ స్థాయి ప్రజల్లో అమ్ముకోవడం, కొనడం అనే ఒక వ్యాపారాత్మక ధోరణికి దారితీస్తోంది.. ఇక బడ్జెట్ ఎక్కువగా ఖర్చవుతున్నా, ఓటర్ల ఇష్టాలను, వర్గాల కోరికలు ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి.. చివరికి ఇది ఒక సాధారణ వ్యూహంగా మారుతోంది. అయితే రాజకీయ పార్టీలు మాత్రం ఈ వ్యవహారాన్ని పవర్ ప్లస్ బిజినెస్ ప్లస్ భవిష్యత్తు కన్సాలిడేషన్ గా చూస్తున్నారు:

సర్పంచిగా ఎన్నికైన వారికి పంచాయతీ హోదా ద్వారా స్థానిక సంస్థల మీద నియంత్రణ, అర్థిక అవకాశాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు రావచ్చు. అందుకే ప్రజాసేవకు కాకుండా కేవలం పవర్ పొందే వ్యక్తిగా వారు కీర్తించబడుతున్నారు..

అయితే ఈ ఎన్నికలు చాలా గ్రామాల్లో సర్పంచిగా గెలవడం కంటే రాజకీయ పార్టీల ప్రహసనం.. పార్టీల భవిష్యత్తు, బలం అనే అంశాలకు ఉదాహరణగా నిలుస్తున్నారు.. ఇక స్థానిక వ్యవహారాల పరంగా అవినీతి, పెరుగుతున్న ఖర్చులు, ప్రజల ఒత్తిడులు ఇవన్నీ గ్రామాల్లో పరిపాలనను, గ్రామాల అభివృద్ధికి అడ్డుగోడగా నిలుస్తున్నాయి..

*** ఎన్నికల సంఘం చేపడుతున్న విధి విధానాలు :**

టి.జీ.ఎస్.ఈ.సి. ఇప్పటికే ఏకగ్రీవాలపై కఠిన మార్గదర్శకాలు, ధ్రువీకరణ పత్రాల విధానం, ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు వంటి చర్యలు ప్రకటించింది. అందులో భాగంగా, నామినేషన్ ఉపసంహరణలు పదవుల "బెడ్స్", బాహ్య ఒత్తిళ్లు, వాగ్దానాలు, బహుమతుల వితరణపై ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించింది. అంతేకాకుండా ఎన్నికల ఖర్చుల పారదర్శకత కోసం అభ్యర్థులకు ప్రత్యేక బ్యాంక్ ఖాతా అవసరం అని స్పష్టం చేసింది.. అందులో నుంచి మాత్రమే ఎన్నికలకు సంబంధించిన ఖర్చులు నిర్వహించాలని మార్గదర్శకాలు విడుదల చేసింది.. ఇది బ్లాక్ మనీ, నగదు లావాదేవీలపై కొంత ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది..

**పరిమితులు :**

కానీ గ్రామస్థాయిలో, స్థానిక రాజకీయం, వర్గాలు, సంప్రదాయాలు, భారం ఉన్న వనరులు,, ఇవన్నీ టి.జీ.ఎస్.ఈ.సి. అధికారాలు ఆశించినంత వేగంగా నియంత్రించలేకపోతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన తర్వాతనే చర్యలు తీసుకుంటున్నారు.. అంటే ముందస్తు చర్యలకంటే.. ప్రమాదం జరిగిపోయిన తర్వాత అంటే "ప్రివెంటివ్" కంటే "పోఫ్యాక్ట్" చర్యలు కనిపిస్తున్నాయి.

**సాధ్యమైన పరిష్కారాలు :**

ఎక్కడ ఏకగ్రీవం జరిగినదో, ఏమేమి వాగ్ధానాలు ఇచ్చారో..? ఎలాంటి బహుమతులు అందజేశారో.. అన్న వివరాలు జిల్లాలెవెల్‌లో అందుబాటులో ఉండాలి. ప్రజలకు తెలియజేసే బాధ్యత తీసుకోవాలి.. స్థానిక ముఖ్యమైన వారు, ప్రజా సమాఖ్యలు, వాకింగ్ ప్యానెల్‌లు ఇలాంటివి ప్రతి గ్రామంలో అమలు చేయాలి..

ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.. పదవీ కాంక్ష అనేది మాత్రమే కాకుండా.. పదవిని సేవా భావనతో వినియోగించాలి.. ఎలాంటి స్వలాభేక్ష లేకుండా పనిచేయాలనే అవగాహనను అభ్యర్థుల్లో కలిగించ గలగాలి.. అలాగే అభ్యర్థులు తప్పని సరిగా తమ బ్యాంకు ఖాతాకు సంబంధించిన రిసిప్ట్స్, రియల్ టైం ఆడిటింగ్ లు, అధికంగా ఖర్చుచేయడం నియంత్రించడం వంటికి కఠినంగా అమలుచేయాలి.. తప్పినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

కాగా ఈ ఎన్నికలు.. సాధారణ గ్రామ వాతావరణాన్ని, ప్రజల స్వప్నాలను, వర్గాల రాజకీయాల్ని, నిధుల వినియోగాన్ని ఒక్క చోట మిళితం చేస్తున్నాయి. ఇది ఒక సాధారణ ప్రజా ఎన్నిక కాదు; ఇది తక్కువ స్థాయిలోనే అయినా "పెద్ద రాజకీయ, దారుణ, దోపిడీ, సేవా వాగ్దానం.. ఇవన్నీ కలగలిపిన ఒక మేళవింపు అని చెప్పుకోవచ్చు..

**టి.జీ.ఎస్.ఈ.సి. చేస్తున్న ప్రయత్నాలు :**

మంచి మార్పు రావాలంటే ప్రజల, గ్రామాల, పార్టీల స్వచ్ఛంద నిర్ణయాలు, పర్యవేక్షణ, పారదర్శకత, కట్టుబాటు.. ఇవన్నీ ఒకేసమయంలో అమలవగలగాలి.. లేకపోతే ఏకగ్రీవాలు, గంపగుత్తగా ఓట్లను కొనుగోలు చేయడం, ప్రలోభపెట్టడం అనే అంశాలు మరింత పెరుగవచ్చు అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు..



## అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ కు ఘన సన్మానం

ఎల్బీనగర్, డిసెంబర్ 04 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రఖ్యాత డా.కొండూరు హరి నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, భారత ప్రథమ రాష్ట్రపతి డా.బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతి వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్వాతంత్ర్య సమరయోధులకు, వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులకు సన్మాన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రస్తుత ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర మొదటి శాసన సభాపతి సిరికొండ మధుసూదన చారి, అనాథ విద్యార్థులకు భోజన, వసతి అన్ని సౌకర్యాలు కల్పించి సేవలు అందిస్తున్న ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కారాగార శాఖ పూర్వ డైరెక్టర్ జనరల్ గోపినాథరెడ్డి, సినీ దర్శకులు రేలంగి నర్సింహారావు, కళ పత్రికా సంపాదకులు డా.రఫి హాజరైనారు.

## గ్రేటర్ హైదరాబాద్ లో...

# 27 పురపాలికల విలీనంతో మా బాధ్యత మరిత పెరిగింది

- **దేశంలోనే అతిపెద్ద మహా నగరం హైదరాబాద్ కు మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఉండడం మాకు గర్వ కారణంగా, సంతోషంగా ఉంది.**
- **సీఎం రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం**
- **దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్ ను మార్చినందుకు సీఎంకు ధన్యవాదాలు : మేయర్, డిప్యూటీ మేయర్**
- **ఇకపై హైదరాబాద్ తో సమానంగా విలీన పురపాలికల అభివృద్ధి**
- **జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ సుందరీకరణ పనుల ప్రారంభోత్సవంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**



హైదరాబాద్, డిసెంబర్ 04 (భారత శక్తి) : 20 మునిసిపాలిటీలను, 7 కార్పొరేషన్లను కలిపి ఒకే మహా హైదరాబాద్‌గా మార్చాలనే గొప్ప కల ఇప్పుడు సాకారమైంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వచారిత్రక నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము. ముఖ్యమంత్రికి హైదరాబాద్ ప్రజల తరుపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము అంటూ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విలీనంతో మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం మహనీయులకు మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ లు, విభాగ అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం మేయర్ గేట్ ప్రాంగాణంలో పౌంటేన్ సహా సుందరీకరణ పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. దాదాపు రెండు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకోవడం హెడ్ ఆఫీస్ కు కార్పొరేట్ లుక్ వచ్చేలా సుందరీకరణ పనులు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకుల సహకారం వల్లే సాధ్యమైందన్నారు. అనంతరం మేయర్ జీహెచ్ఎంసీలో పురపాలికల విలీనంపై స్పందించారు. 27 పురపాలికల విలీన నిర్ణయంతో 650 చదరపు కిలో మీటర్ల నుంచి 2000 చదరపు కిలో మీటర్ల విస్తరించిందన్నారు. ఫలితంగా హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ నగరంగా అవతరించిందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న జీహెచ్ఎంసీలో పురపాలికలు భాగం కావడం వల్ల ఇకపై హైదరాబాద్ తో సమానంగా విలీన పురపాలికల అభివృద్ధి చెందుతాయనీ చెప్పారు. ప్రజలకు వేగంగా, సులభంగా సేవలు పొందగలుగుతారని మేయర్ చెప్పారు. దేశంలోనే అతిపెద్ద మహా నగరం హైదరాబాద్ కు మేయర్, డిప్యూటీ మేయర్లుగా ఉండడం మాకు గర్వ కారణం. సంతోషంగా ఉందనీ మేయర్ తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో ఏకకాలంలో 27 పురపాలికలు విలీనం కావడం సంతోషంగా ఉందన్నారు. శివారు పురపాలికల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు మేయర్ , డిప్యూటీ మేయర్లు ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి , గవర్నర్ కొణిజేటి రోశయ్య కు మేయర్, డిప్యూటీ మేయర్ నివాళులు జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, అధికారులు నివాళులు అర్పించారు. అజాత శత్రువు రోశయ్య అని, వారి సేవలు ఎనలేనివని కొనియాడారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.